## నియోజకవర్గానికి రూ.93.85 కోట్ల నిధులు

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 4 : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గ అభివృద్ధికి నిధుల వరద కొనసాగుతున్నదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం నియోజకవర్గానికి రూ.93.85కోట్ల నిధులు విడుదలైనట్లు ఆయన తెలిపారు. గ్రామీణరోడ్ల అభివృద్ధికి రూ.17.06కోట్లు, హెచ్‌ఎండీఏ ద్వారా రూ.13.50 కోట్లు, ప్రత్యేక అభివృద్ధి నిధి ద్వారా రూ.9.95 కోట్లు నియోజకవర్గ అభివృద్ధి నిధులు రూ.9 కోట్లు, మినరల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా రూ.5.36 కోట్లు, గ్రంథాలయాల అభివృద్ధికి రూ.కోటి, డిగ్రీ కళాశాల భవన పనులు పూర్తిచేయటం కోసం రూ.71లక్షలు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. మున్సిపాలిటీల అభివృద్ధి పనులకు తెలంగాణ పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రూ.35కోట్లు, టీఎస్‌ఐఐసీ ద్వార రూ.2కోట్ల నిధులను ప్రత్యేకంగా విడుదల చేయించినట్లు తెలిపారు. గడిచిన నాలుగున్నరేండ్లలో రూ.2931కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు.

**చేపట్టనున్న పనుల వివరాలు**

ఖానాపూర్ గేటు నుంచి బైపాస్‌రోడ్డు నిర్మాణానికి రూ.3.50 కోట్లు, బాటసింగారం పాత హైవే రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, మినీస్టేడియం నిర్మాణానికి రూ.2.50 కోట్లు, మంతన్‌గౌరెల్లి నుంచి శ్రీమంతగూడ రోడ్డుకు రూ.2 కోట్లు, కుత్బుల్లాపూర్ నుంచి గౌరెల్లి రోడ్డుకు రూ.1.30 కోట్లు, మంచాల నుంచి జాపాల మీదుగా ఆగాపల్లి రోడ్డుకు రూ.4.30 కోట్లు, కొర్రేముల్ నుంచి బాచారం రోడ్డుకు రూ.1.30 కోట్లు, మాల్ నుంచి కిషన్‌పల్లి, కొత్తపల్లి రోడ్డుకు రూ.4కోట్లు, తులేకలాన్ నుంచి ధర్మన్నగూడ రోడ్డుకు రూ.80 లక్షలు, నందివనపర్తి నుంచి చౌదర్‌పల్లి రోడ్డుకు రూ.76 లక్షలు, ఎలిమినేడు నుంచి సాహెబ్‌గూడ రోడ్డుకు రూ.50 లక్షలు, తాళ్లపల్లిగూడ నుంచి చిత్తాపూర్ మీదుగా మంచాల రోడ్డుకు రూ.1.50 కోట్లు, ఎలిమినేడు నుంచి మాదాపూర్ రోడ్డుకు రూ.కోటి, మంచాల నుంచి లింగంపల్లి రోడ్డుకు రూ.కోటి, కొమ్మోని బాయి రోడ్డుకు రూ.40 లక్షలు, అయ్యవారి గూడ రోడ్డుకు రూ.40 లక్షలు, నిధులను పంచాయతీరాజ్, హెచ్‌ఎండీఏల ద్వారా మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఎలిమినేడు, కప్పాడు, తుర్కగూడలో టీఎస్‌ఐఐసీ ద్వారా రూ.2 కోట్లు రోడ్లు, డ్రైనేజీలకు మంజూరు చేయించామన్నారు. పట్టణ మౌలిక వసతుల కార్పొరేషన్ ద్వారా తుర్కయాంజాల్ మున్సిపాలిటీకి రూ.15 కోట్లు, పెద్దఅంబర్‌పేటకు రూ.10 కోట్లు, ఆదిబట్లకు రూ.5 కోట్లు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి రూ.5 కోట్ల చొప్పున నిధులు విడుదల చేయించామన్నారు. డీఎంఎఫ్ ద్వారా అబ్దుల్లాపూర్‌మెట్‌కు రూ.103లక్షలు, మంచాలకు రూ.76 లక్షలు, ఇబ్రహీంపట్నంకు రూ.99 లక్షలు, యాచారానికి రూ.1.65 కోట్లు, పెద్దఅంబర్‌పేట్‌కు రూ.39 లక్షలు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి రూ.30 లక్షలు, ఆదిబట్లకు రూ.24 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఎస్‌డీఎఫ్ ద్వారా ఇబ్రహీంపట్నం మండలానకి రూ.1.20 కోట్లు, అబ్దుల్లాపూర్‌మెట్‌కు రూ.2.05 కోట్లు, మంచాలకు రూ.2.66 కోట్లు, యాచారం మండలానికి రూ.1.71 కోట్లు, పెద్దఅంబర్‌పేట్‌కు రూ.71లక్షలు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి రూ.66 లక్షలు, తుర్కయాంజాల్ మున్సిపాలిటీకి రూ.78 లక్షలు, ఇబ్రహీంపట్నం గ్రంథాలయానికి రూ.75 లక్షలు, డిగ్రీ కళాశాలకు రూ.71 లక్షలు, మంచాల లైబ్రరీకి రూ.26 లక్షల నిధులు విడుదల చేయించామని ఎమ్మెల్యే వివరించారు. పట్నం పెద్దచెరువు పర్యాటక అభివృద్ధి పనులకు రూ.18.64కోట్లు కేటీఆర్ ప్రత్యేకంగా ఇప్పించారని అన్నారు.

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 4 :చదువుతో పాటు యువత క్రీడలపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం బతుకమ్మ చీరల పంపిణీతో పాటు చర్లపటేల్‌గూడలో యువత, విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించారు. ఉత్సాహంగా ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించటం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరారు.

## యువత క్రీడల్లో రాణించాలి

షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 4: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని గ్రామ సర్పంచ్‌లకు సీఎం కేసీఆర్ క్రీడా కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రాంగణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బక్కన యాదవ్, ఎంపీడీవో వినయ్‌కుమార్, సర్పంచ్ శ్రీనివాస్, రాఘవేందర్, నర్సింహులు, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

# చేవెళ్ల ప్రజలకు రుణపడి ఉంటాం

- విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి
- ఘనంగా ఇంద్రారెడ్డి జయంతి
- నివాళులర్పించిన ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, బీఆర్ఎస్ శ్రేణులు

చేవెళ్ల టౌన్/చేవెళ్ల రూరల్/శంకర్‌పల్లి/మొయినాబాద్: చేవెళ్ల ప్రజలకు ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని విద్యాశాఖ మంత్రి పి. సబితారెడ్డి అన్నారు. బుధవారం మాజీ హోంమంత్రి ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని మంత్రి స్వగ్రామం కౌకుంట్లలో ఇంద్రారెడ్డి సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. చేవెళ్ల మండల కేంద్రంలో, మొయినాబాద్ మండలం రెడ్డిపల్లి, శంకర్‌పల్లి మండలం మహారాజ్‌పేట్, జన్వాడ తదితర గ్రామాల్లో ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, మంత్రి కుమారులు కౌశిక్‌రెడ్డి, కల్యాణ్ రెడ్డిలతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన ఇంద్రారెడ్డి విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామ స్థాయి రాజకీయాల నుంచి రాష్ట్ర రాజకీయాల్లో స్వర్గీయ ఇంద్రారెడ్డి ఉన్నత పదవులను అధిరోహించి, పేదల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేశారని గుర్తు చేశారు. ఇంద్రారెడ్డి ఆశయసాధన దిశగా అడుగులు వేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నానని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో జై తెలంగాణ అనే పదాన్ని కూడా ఉచ్చరించడానికి భయపడిన రోజుల్లో స్వర్గీయ ఇంద్రారెడ్డి జై తెలంగాణ పార్టీని పెట్టి తెలంగాణ నినాదాన్ని గట్టిగా వినిపించిన మహానాయకుడని అన్నారు.

**ఇంద్రారెడ్డి పేరు పెట్టేలా సీఎం దృష్టికి : ఎంపీ**

శంకర్‌పల్లి మండలం జన్వాడలో స్వర్గీయ ఇంద్రారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించి అందరి హృదయాల్లో ఇంద్రారెడ్డి నిలిచారన్నారు. ఎందరో నాయకులను తీర్చిదిద్దిన మహానేత పేరును చేవెళ్ల నియోజకవర్గానికి పెట్టేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇంద్రారెడ్డి స్ఫూర్తిని ప్రతిఒక్కరూ కొనసాగించాలన్నారు.

**గొప్ప యోధుడు ఇంద్రన్న: ఎమ్మెల్యే**

ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. చేవెళ్లలో రాజకీయ యంత్రాలను తయారు చేసిన గొప్ప యోధుడు ఇంద్రన్న అని చెప్పారు. రాజకీయాల్లో ఇంద్రారెడ్డి మార్గదర్శకులు అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఇంద్రన్న ఆనాడే ఎమ్మెల్యే అవుతానని తన గురించి చెప్పారని గుర్తు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అందరూ ఇంద్రన్న శిష్యులే ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, ఎంపీపీలు విజయలక్ష్మి, గోవర్ధన్‌రెడ్డి, నక్షత్రం, జడ్పీటీసీలు కాలె శ్రీకాంత్, మర్పల్లి మాలతి, గోవిందమ్మ, వైస్ ఎంపీపీలు శివప్రసాద్, మమత, మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, బీఆర్ఎస్ ఆయా మండలాల అధ్యక్షులు ప్రభాకర్, మహేందర్‌రెడ్డి, గోపాల్, వాసుదేవ్‌కన్నా, సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, జయవంత్, రవూఫ్, డప్పు రాజు, కావలి ప్రవీణ్, సర్పంచ్‌లు నరోత్తంరెడ్డి, స్వరూప, వినీత, కుమార్, గాయత్రి, సులోచన, ఎంపీటీసీ అంజయ్య, సుధాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్ : రెడ్డిపల్లి గ్రామంలో ఇంద్రారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సబితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

# రైతుల కల సాకారం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- రూ. 9.9 కోట్ల చెక్కుల పంపిణీ



మైనింగ్‌జోన్ భూ బాధిత రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 4 : బండరావిరాల–చిన్నరావిరాల గ్రామాల మైనింగ్ జోన్ భూ బాధిత రైతుల 20 ఏండ్ల కల సాకారమైందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. చిన్నరావిరాల గ్రామంలో బుధవారం సర్వే నం 268 మైనింగ్ జోన్ 50 మంది బాధిత రైతులకు రూ.9.9కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో మైనింగ్ జోన్ ఏర్పాటైందని, ఆ నాడే రైతులకు న్యాయం చేయాలని అసెంబ్లీలో చర్చించానని గుర్తు చేశారు. ఎలిమినేడుకు సీఎం కేసీఆర్ వచ్చినప్పుడు బండరావిరాల–చిన్నరావిరాల గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కోరానన్నారు. 3 రోజుల్లోనే ముఖ్యమంత్రి కేసీఆర్ 50 మంది రైతులకు డబ్బుల రూపంలో న్యాయం చేసేందుకు జీవో ఇచ్చారన్నారు. చెక్కులు రాని వారికి ఒకటి, రెండు రోజుల్లో చెక్కులు అందజేస్తారని తెలిపారు. మిగిలిన 159 మంది రైతులకు డబ్బుల రూపంలో కాకుండా ప్లాట్ల రూపంలో న్యాయం జరుగుతుందన్నారు. సర్వే నం 293/1లో ప్లాట్ల కేటాయింపు ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, ఎంపీపీ బుర్ర రేఖామహేందర్‌గౌడ్, జడ్పీటీసీ బింగి దాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బాటసింగారం రైతు సేవా సహకారం సంఘం చైర్మన్ విఠల్‌రెడ్డి, ఎంపీడీవో మమతాబాయి, తహసీల్దార్ రవీందర్‌దత్తు, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, వనజ, ఎంపీటీసీ అనిత, ఉపసర్పంచ్‌లు స్వామి, శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు రాంరెడ్డి, కిషన్‌గౌడ్, చక్రవర్తిగౌడ్, మహేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మర్రిపల్లి గ్రామ కాంగ్రెస్ వార్డు సభ్యులు, నాయకులు

కడ్తాల్, అక్టోబర్ 4 : సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మర్రిపల్లి సర్పంచ్ భాగ్యమ్మాజంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు ఈర్లపల్లి సత్యం, ఈర్లపల్లి ఈశ్వర్‌తోపాటు 12 కుటుంబాలకు చెందిన పెద్దయ్య, నారయ్య, వీరయ్య, యాదయ్య, జంగయ్య, వెంకటయ్య వీరితోపాటు 30 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులు ఒక్క అవకాశం ఇవ్వాలని అడగటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాలు, తండాలు ఎలా ఉండేవో ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ వెంటే తెలంగాణ ప్రజలు ఉన్నారనే విషయాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, ఏఎంసీ డైరెక్టర్ లాయక్‌అలీ, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, ఉప సర్పంచ్‌లు నర్సింహ, రామకృష్ణ, నరేశ్, వార్డు సభ్యుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు జంగయ్య, రాఘవేందర్, కృష్ణయ్య, గణేశ్, రాజు, కృష్ణ, అంజి, శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 4 : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అబ్దుల్లాపూర్‌మెట్, కుత్బుల్లాపూర్, బండరావిరాల, చిన్నరావిరాల గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. ప్రతిపక్షాల మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడ్డ అవస్థలు అంత తేలికగా మరిచిపోరన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 4 : బీఆర్ఎస్ పాలనలోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధిలో ఉరకలు వేస్తున్నాయని ఎంపీపీ కృపేశ్ అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడు అనుబంధ గ్రామమైన మేటిల్ల గ్రామంలో వైస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డితో కలిసి బుధవారం రూ.15 లక్షలతో సీసీరోడ్డు, డ్వాక్రా భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి హామీ మేరకు గ్రామంలో సీసీరోడ్లు, డ్వాక్రా భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశామన్నారు.